

నవభూమి

వరంగల్

అనుబంధం

26 ఫిబ్రవరి,2025 బుధవారం పేజిలు:4

www.epaper.navabhoomi.in


# భక్తులకు ఇబ్బంది రాకుండా చూసుకోవాలి

## తొర్రూరు డీఎస్పీ కృష్ణ కిశోర్



**కురవి, నవభూమి:** మహాశివరాత్రిని పురస్కరించుకొని జరిగే భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి కళ్యాణానికి హాజరయ్యే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని తొర్రూర్ డీఎస్పీ కృష్ణ కిశోర్ బందోబస్తు సిబ్బందికి సూచించారు. కురవి మండల కేంద్రంలోని ఓం ఫంక్షన్ హాల్లో జాతర బందోబస్తుపై డీఎస్పీ జీ. మోహన్‌తో కలిసి బందోబస్తు సిబ్బందితో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వీరభద్రస్వామి జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమన్వయంతో విధులు నిర్వర్తించాలన్నారు.జాతరలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. ముఖ్యంగా సామాన్య భక్తులకు దర్శనం, వీఐపీ దర్శణం, కళ్యాణ ప్రాంగణం, పార్కింగ్ విషయాల వద్ద తీసుకోవల్సిన జాగ్రత్తలను వివరించి, పలు సూచనలు చేసారు. జాతరలో ముగ్గురు డీఎస్పీలు, 11 మంది సీఐలు, 28 ఎస్సైలు, 200 మంది సిబ్బంది పని చేస్తారన్నారు. వీరితో పాటు షీ టీంలు, దొంగతనాలు జరగకుండా క్రైమ్ పార్టీలు అందుబాటులో నిరంతరం పర్యవేక్షిస్తుంటాయని అన్నారు. జాతరలోని ముఖ్య కూడలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. జాతరకు హాజరయ్యే భక్తులు పోలీసులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సీఐలు సర్వయ్య, రాజేష్, రవి, దేవేందర్, కురవి, సీరోలు ఎస్సైలు గండ్రాతి సతీష్, సీహెచ్ నగేష్ పాల్గొన్నారు.

## వేసవిలో నీటి ఎద్దడి లేకుండా సరఫరా

# చేయాలి : కలెక్టర్ సత్య శారద

**వరంగల్, నవభూమి:** వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా సరఫరా చేయాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం గ్రేటర్ వరంగల్ 34వ డివిజన్ శివనగర్‌లో జరుగుతున్న వరద కాలువ నిర్మాణ పనులను బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాఖాడేతో కలిసి పరిశీలించారు. పనుల కారణంగా తలెత్తున్న తాగునీటి సమస్యను అదిగమిస్తున్న తీరును అధికారులను, స్థానికులను అడిగి తెలుసుకున్కనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డ్రైన్ నిర్మాణ పనుల కారణంగా చివరి పాయింట్ వరకు నీటి సరఫరాలో కొంత అంతరాయం జరిగినప్పటికీ స్థానికుల అవసరాల మేరకు బల్దియా నుండి ట్యాంకర్‌ల ద్వారా నీటిని సరఫరా చేస్తామన్నారు.స్రాటం వాటర్ డ్రైన్ నిర్మాణ పనులు జరుగుతున్న తరుణంలో నీటి సరఫరాను పునరుద్ధరణ చేశామన్నారు. ప్రస్తుత నీటి సరఫరా తీరుపై ఎప్పటికపుడు అధికారులను అడిగి తెలుసుకుంటున్నామని వివరించారు. స్రాటం వాటర్ డ్రైన్ నిర్మాణ పనులు పూర్తయితే శివనగర్ ప్రాంతంలో నీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, బల్దియా ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, డీఈ రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## 27న ఎమ్మెల్సీ ఎన్నికలు,

# అన్ని ఏర్పాట్లు పూర్తి

◆ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ టౌన్ ఫిబ్రవరి 25, నవభూమి:** మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎన్నికల అధికారి అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అధ్యక్షతన ఎమ్మెల్సీ ఎన్నికల నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం సిబ్బంది తో ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27 న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఎమ్మెల్సి ఎన్నికలు, ప్రభుత్వ, ఎన్నికల సంఘం ఆదేశాలు, సూచనల మేరకు పక్కాగా అమలు చేస్తూ ఎన్నికల నిర్వహణకు సిద్ధం అయినట్లు ఆయన తెలిపారు,జిల్లాలో మొత్తం 16 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 1,112 మంది పురుష, 551 మంది మహిళా ఓటర్లు, మొత్తం 1,663 మంది ఓటర్లు జిల్లాలో ఉన్నారని తెలిపారు,ఎన్నికల సంఘం సూచనల మేరకు ఎన్నికల కేంద్రాలలో సీసీ కెమెరాలు, త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, పారిశుద్ధ్యం తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని, బుధవారం రోజు ఫాతిమా హై స్కూల్ లో ఎన్నికల మెటీరియల్ పంపిణీ చేయడం జరుగుతుందని, రవాణా, భద్రత, వైద్య, తదితర సౌకర్యాలు, కల్పించి ఎన్నికలు నిర్వహణకు జిల్లా సిద్ధంగా ఉన్నామన్నారు,ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీర బ్రహ్మచారి, ఎన్నికల నోడల్ అధికారులు డిసిఓ వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ మధుమోహన్ రాజు, బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, డి ఏ ఓ విజయనిర్మల, డిహెచ్ఓ మరియాన్న, డి ఎస్ ఓ ప్రేమ్ కుమార్, డిడి గ్రౌండు వాటర్ సురేష్, సిపిఓ సుబ్బారావు, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిపిఓ హరిప్రసాద్, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, ఎన్నికల సూపర్డెంట్ మదన్ గోపాల్, తదితరులు పాల్గొన్నారు .



# కనీస మద్దతు ధరలకే ఎరువులను విక్రయించాలి

- అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు
- స్టాక్ నిల్వ బోర్డును తప్పనిసరిగా ప్రదర్శించాలి
- ఎరువుల దుకాణాలను పర్యవేక్షించిన కలెక్టర్
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 24** కనీస మద్దతు ధరలకే ఎరువులను విక్రయించాలని,స్టాక్ నిల్వ బోర్డును తప్పనిసరిగా ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ రిజ్వన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు.సోమవారం, జిల్లా కేంద్రంలోని కావేరి ఫెర్టిలైజర్స్ సాయిరాం ఫెర్టిలైజర్స్ జేకేఎస్ అగ్రిమాల్లను కలెక్టర్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా ఎరువుల విక్రయాలు, రైతుల కొనుగోలు వివరాల రిజిస్టర్లను తనిఖీ చేసి, రోజువారీ విక్రయాల వివరాల గురించి ఆరా తీశారు. రైతులకు కొనుగోళ్ల బిల్లులను తప్పనిసరిగా అందించాలని,.అన్ని రికార్డులను ఎప్పటి కప్పుడు సరైన విధంగా నిర్వహించాలని సూచించారు. అలాగే కనీస మద్దతు ధరకే ఎరువులను విక్రయించాలని,.అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదే విధంగా వివిధ కంపెనీలకు చెందిన విత్తనాలను పరిశీలించి, నకిలీ విత్తనాలను అమ్మరాదని, రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని తెలిపారు. స్టాక్ నిల్వ చేసే గోదామును పరిశీలించి యూరియా బస్తాలు ఇతర ఎరువుల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు.స్టాక్ నిల్వలకు సంబంధించి వివరాలను బోర్డుపైఖచ్చితంగా ప్రదర్శించాలన్నారు.సాయిరాం ఫెర్టిలైజర్స్లో స్టాక్ డిస్ప్లే బోర్డు లేనందున యజమానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈమేరకు ఆషాపుపై జరిమానా విధించాలని డీఏఓను కలెక్టర్ ఆదేశించారు.

అదే విధంగా అక్కడ ఉన్న రైతులతో మాట్లాడి, ఎలాంటి ఎరువులను ఉపయోగిస్తున్నారు? అధిక ధరలకు విక్రయిస్తున్నారా? వంటి విషయాలను అడుగగా.నాణ్యమైన ఎరువులను ఉపయోగిస్తున్నామని, కనీస మద్దతు ధరకే విక్రయిస్తున్నారని రైతులు కలెక్టర్కు వివరించారు.ఈతనిఖీలో కలెక్టర్ వెంట డీఏఓ రామారావు నాయక్, ఏడీ బీనా, ఇతర సంబంధిత అధికారులు, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఓటును చంపకండి

### ప్రముఖ కవి ప్రజావాగ్గేయకారుడు :డా.చిలుక భాస్కర్



**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 25** పట్టభద్రులారా పట్టుతప్పకండి పట్టభద్రునికుండే ప్రతిభను చూపండిఒట్టి వాగ్ధానాలకు లొంగిపోయి దొంగనాయాలకేసి ఓటును చంపకండి ఊకదంపుడుకు ట్విట్టర్ పోస్టులకు ఉల్లికపట్టీలకు ఊతమివ్వకండి ఊరికి ఉపకారమును అందించే ఉత్తములకు కొత్తలు కోరక ఊరక ఓటివ్వండి మాట తప్పి మడిమ తిప్పిన పూటకూళ్ళకు నోట్ల కట్టలకు అమ్ముడు బోయె నమ్మక ద్రోహుల ఆనవాళ్లు కనిపెట్టి ఓటుతో వాత పెట్టండి గుడికన్న బడి మిన్న అని భావించి మూతబడే దశకు చేరిన గ్రామబడులకు గ్రాంట్స్ ఇచ్చి గురువులను పంపిన గూడెంను ఆదుకునే గుణమెవరిదో గుర్తించండి కుల మతం ప్రాంతం పైకముతో విలువైన ఓటును తూకం వేయకండి మానవత్వం తో సేవ చేయగల మనుజుడు ఎవడో ఎరుకబట్టి ఎమ్మెల్సీ గా ఎన్నిక చేయండి.డా చిలుక భాస్కర్ ప్రముఖ కవి ప్రజావాగ్గేయకారుడు

## సింగరేణి శివ సాయి పిరమిడ్ ధ్యాన కేంద్రంలో మహాశివరాత్రి సందర్భంగా

### అఖండ ధ్యానం, సాంస్కృతిక కార్యక్రమాలు



**మహాముత్తారం ఫిబ్రవరి25 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా సింగరేణి 1000 క్వాటర్స్(రామప్ప కాలనీ)లో పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీస్ మూమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో తేదీ:26-2-2025 సాయంత్రం 6 గంటల నుంచి 27-2-2025 ఉదయం 6 గంటల వరకు సింగరేణి శివ సాయి పిరమిడ్ ధ్యాన కేంద్రంలో మహాశివరాత్రి సందర్భంగా ధ్యానం క్లాస్, సాంస్కృతిక కార్యక్రమాలు, భజన ప్రోగ్రాం నిర్వహించబడతాయని స్థానిక పిరమిడ్ నిర్వాహకులు సీతామహాలక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా పిరమిడ్ సొసైటీ గౌరవ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ రహీం గారు పాల్గొని ధ్యాన జ్ఞాన సందేశం ఇస్తారని తెలియజేశారు. కావున జిల్లాలోని పిరమిడ్ మాస్టర్లు, ధ్యానులు సకాలంలో హాజరై మహాశివరాత్రిని విజయవంతం చేయాలని కోరారు.

## నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న యామాన్పల్లి సామాజిక సేవ యూత్

**మహాముత్తారం ఫిబ్రవరి25 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని బెద్దలపల్లిలో నిరుపేద కుటుంబానికి చెందిన స్థానిక గ్రామస్తులు బేబడి రమేష్ కవిత కూతురు అక్షర (14) సంవత్సరాల అమ్మాయికి పుట్టుకతోనే పోలియో వచ్చింది. వారి కుటుంబం రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి వారి ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకొని సహృదయంతో స్పందించిన సామాజిక సేవా యూత్ యామన్పల్లి 10 మంది యూత్ సభ్యులు కలిసి ఆ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయంతో పాటు, 25 కేజీల రైస్ బాగ్, 5 లీటర్ల నూనె క్యాన్ ఇవ్వడం జరిగింది. ఆ కుటుంబానికి సహాయం చేసినందుకు బేద్దలపల్లె గ్రామస్తులు సామాజిక సేవ యూత్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



## యంవీఎఫ్ స్వచ్ఛంద సంస్థ ఆత్మీయ సమ్మేళనంలో

# వాలంటీర్లకు ఘనంగా సన్మానం



**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 25** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో యంవీఎఫ్ స్వచ్ఛంద సేవా సంస్థలో భాగంగా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహల అవగాహన కార్యక్రమంలో,పాలకుర్తి మండలంలో 2001 సం,, నుండి సుమారు10 సంవత్సరాలు పనిచేసిన పూర్వ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఒకరి నొకరు ఆప్యాయంగా పలకరించుకొని, గతంలో పనిచేసిన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమానికి, ముఖ్య అతిథులుగా,యంవీఎఫ్ జాతీయ కన్వీనర్, తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సలహాదారులు ఆర్. వెంకట్ రెడ్డి,జిల్లా కో-ఆర్డినేటర్ ఈ. వెంకటేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు.విప్లవాల పురిటి గడ్డ పాలకుర్తి ప్రాంతంలో, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్యవివాహాలను, రూపుమాపడంలో.. కార్యకర్తల కృషి మరువలేనిదాన్నారు.కార్యకర్తలకు సహకరించిన తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఆనాడు బాల కార్మికులను విముక్తి చేయడం ద్వారా నేడు విద్యార్థులు వివిధ రంగాలలో ఉన్నత స్థాయిలో ఉన్నారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో, పూర్వ మండలాల ఇన్చార్జులు పోరెల్ల లక్ష్మయ్య, కే. రణధీర్ రెడ్డి, క్యాంప్ ఇంచార్జ్ లలిత, అకౌంటెంట్ ఆంజనేయులు, క్లస్టర్ ఆర్గనైజర్లు, ఎడవెల్లి సోము, జోడు యాకన్న, గాదరి యాదగిరి, ఎండీ రబియా, గాదేపాక శ్రీనివాస్, గుగ్గిళ్ళ క్రాంతికుమార్ కోతి రాజు, పున్నం రాజు, విమల, అనపర్తి స్వరూప, రమాదేవి, బొట్టు సుజాత, సరస్వతి, జుబేదా, కడారి సోమన్న, గాదరి మల్లేష్, భూక్య యాకూబ్, మూల ప్రభాకర్ గౌడ్, బల్భుల యాకన్న, శ్రీను, కారు పోతుల శ్రీనివాస్,పులి వేణు గౌడ్, భాస్కర్, ఉపేందర్, కుమార్, సరస్వతి స్వరూప, రేణుక,ఆరూరి యాదగిరి, గ్రామ కార్యకర్తలు, అకౌంటెంట్లు, హాస్టల్ ఫాలో అవర్స్, ముఖ్యంగా సహకరించిన, ఆయా గ్రామాల కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో హాస్పిటల్లో చికిత్స పొందిన దర్దేపల్లి మాజీ సర్పంచ్‌కు మండల నాయకుల పరామర్శ



**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 25** జనగామ జిల్లా పాలకుర్తి మండలం దర్దేపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్,ఎస్సి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు జలగం కుమార్ ఇటీవల అనారోగ్యంతో బాధ పడుతూ హాస్పిటల్ ల్లో చికిత్స పొంది డిశ్చార్జ్ అయి ఇంటికి రాగ విషయం తెలుసుకుని, మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కొడకండ్ల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు,మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు తన స్వగృహానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి రాఘవరావు మాట్లాడుతూ..అతి తొందరగా కోలుకుని ప్రజాక్షేత్రం లోకి తిరిగి అడుగుపెట్టాలని ఆదేవుణ్ణి కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపిలు గడ్డం యాకసోమయ్య,కారుపోతుల శ్రీనివాస్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి భైరుభార్గవ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోలుగురి యాకయ్య, నారగోని ఎల్లయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహిస్తూ విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, కంపాస్ బాక్సుల అందజేత



**మహాముత్తారం ఫిబ్రవరి25 నవభూమి:** మహాముత్తారం మండలం కొర్లకుంట మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న 33 మంది విద్యార్థులకు గారెపల్లి వాస్తవ్యులు రాజశేఖర్ ఎంతో ఔదార్యముతో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రాత పుస్తకాలు, కంపాస్ బాక్సులు, పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లు, స్కేలు తదితర వస్తువులను వారి సొంత ఖర్చులతో సుమారు పదివేల రూపాయల విలువైన పుస్తకాలను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శిరీష అధ్యక్షత వహించగా సమన్వయకర్తగా కుసుమ కృష్ణమోహన్ వ్యవహరించారు. మండల విద్యాశాఖ అధికారి పాశం సంజీవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విద్యార్థులు కష్టపడి చదవాలని మంచి దస్తూరిని కలిగి ఉండాలని దస్తూరి నోటు పుస్తకాలు రాయడం ద్వారా వస్తుందని ఉపాధ్యాయుల కృషిని ఈ సందర్భంగా వారు కొనియాడారు. విద్యార్థులకు ఆటపాటల ద్వారా గుణాత్మక విద్యను అందించాలని విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత విద్యావంతులుగా మారి గ్రామానికి మంచి పేరును తీసుకురావాలని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సతీష్ కుమార్, సమ్మయ్య, మౌనిక, స్వాతి, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ బాపు తదితరులు పాల్గొన్నారు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే

**కాటారం,ఫిబ్రవరి 25 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం రోజున మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పలు బాధిత కుటుంబాలకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.వివరాల్లోకి వెళితే కాటారం మండలం లోని పరికిపల్లె గ్రామానికి చెందిన దుర్గం భక్కయ్య, దుర్గం రాజయ్య లు ఇటీవల కాలంలో మరణించగా వారి కుటుంబాల ను పరామర్శించి ఓదార్చాడు.అలాగే ఆదివారం పేట గ్రామానికి చెందిన సూరం రాజబాపు అనారోగ్యంతో బాధ పడుతుందంగా అతన్ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు.ఈ కార్య క్రమంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు వెంట కాటారం మండల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి జోడు శ్రీనివాస్,జిల్లా యువ నాయకుడు జక్కు రాకేష్,మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామిల్ల కిరణ్,పంతకాని సదువలి,కొండగొర్ల వెంకటస్వామి,గాలి సదువలి,ముల్కలపల్లి శ్రీ లక్మి చౌదరి,జక్కు శ్రావణ్ కుమార్,రామిల్ల రాజు,రత్న రమేష్ రెడ్డి,దుర్గం రాజేష్, దానం సమ్మయ్య,గంట సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



### కలెక్టరేట్‌లోని వివిధ ప్రభుత్వ శాఖలను ఆకస్మికంగా తనిఖీ చేసిన,

# జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్











**మహబూబాబాద్ టౌన్ ఫిబ్రవరి 25, నవభూమి:** మంగళవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, కలెక్టరేట్లోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు,ఈ సందర్భంగా ప్రభుత్వ శాఖలలో జరుగుతున్న కార్యకలాపాలను సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు, క్షేత్రస్థాయిలో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించాలని,ఉద్యోగులు క్రమం తప్పకుండా సమయపాలన పాటించాలని, సూచించారు,ఉద్యోగుల హాజరు పట్టికను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు,వివిధ సమస్యలపై ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తమ తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు,అనంతరం కేజీవిబి పాఠశాల, జిల్లా ప్రభుత్వ ప్రధాన హాస్పటల్ ను తనిఖీ చేశారు,వసతి గృహంలోని కిచెన్, క్లాస్ రూమ్, పరిసరాలను పరిశీలించారు, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డైట్ మెనూ ప్రకారం పక్కాగా ఉండాలని సూచించారు, షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, ప్రతి సబ్జెక్టులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచేందుకు విద్యార్థులకు మంచి విద్యాబోధనలు అందించాలని,క్లాస్ రూమ్ లో పిల్లలతో స్వయంగా మాట్లాడుతూ వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వచ్చిన వారికి అత్యుత్తమమైన వైద్య సేవలు అందించాలని,హాస్పటల్లోని డయాలసిస్, దీర్ఘకాలిక, ఎన్సిడి, తదితర వైద్య సౌకర్యాలు వేగంగా కల్పించాలని, సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలన్నారు,ఓపి రిజిస్టర్, వైద్య పరికరాలను పరిశీలించి, ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ప్రవేశపెట్టిన పథకాలలో ముఖ్యమైనవి వైద్యం, ఆరోగ్యం అని ఆ సేవలలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మాచారి, ప్రభుత్వ ఆసుపత్రి ఇన్చార్జి సూపర్డెంట్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్, డాక్టర్ లకావత్ వెంకట్, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీశ్వర్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

◆ **దాట్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం**

**దంతాలపల్లి ఫిబ్రవరి 25 నవభూమి ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం దాట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య అధ్యక్షతన మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హెచ్ ఎం మాట్లాడుతూ ఈ రోజు ఉపాధ్యాయులుగా, విద్యాశాఖ అధికారులుగా విద్యార్థులు తమ తమ పాత్రను ఎంతో చక్కగా పోషించి న్యాయం చేసినందుకు, విద్యార్థులు సహకరించినందుకుశుభాకాంక్షలు తెలియజేశారు. ముందుతరం భావి భారత పౌరులను తీర్చి దిద్దే ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని, ఈ కార్యక్రమం విజయవంతం చేయడంలోపాల్గొన్న మాఉపాధ్యాయిని, ఉపా ధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిగా జంపాల కావ్యశ్రీ, హెచ్ ఎం గా శేరు శ్రావిక, డిప్యూటీ డిఈఓ గా సంధ్య, ఎంఇఓ గా ఉషారాణి తో పాటు కొందరు విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాత్ర ఎంతో చక్కగా పోషించడం సంతోషకరం అని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విజయ్ కుమార్, స్వప్న, రమేష్, సునీత, ప్రేమ్ కుమార్, రామయ్య, సాయికుమార్, రోషిణి, యాక స్వామి, మాధవి, రిషిత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం



# కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



**కాటారం,ఫిబ్రవరి 25 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలం శంకరాంపల్లి గ్రామ పంచాయతీలో మాజీ సర్పంచ్ ఆంగజాల అశోక్ ఆద్వర్యంలో మంగళవారం రోజున యువజన కాంగ్రెస్ పార్టీ మిత్రుల ఆద్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం లో భాగంగా కాంగ్రెస్ పార్టీ తరుపున ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,శ్రీనుబాబు లు బల పరిచిన ఉమ్మడి కరీంనగర్,మెదక్,నిజామాబాద్, ఆదిలాబాద్,పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి (ఆల్ ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్) కి మొదటి ప్రాధాన్యత ఓటు సీరియల్ నెంబర్ రెండు పై వేసి భారీ మెజారిటీతో గెలిపించవలసిందిగా గ్రాడ్యుయేట్స్,టీచర్స్ అభ్యర్థులను కోరారు.ఈ కార్యక్రమంలో శంకరాంపల్లి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ అంగజాల అశోక్,కాంగ్రెస్ పార్టీ యువ కార్యకర్తలు గోనె మహేష్, బోనగిరి శ్రీకాంత్,హనుమాన్ కుమ్మరి సది,కందునూరి రంజిత్,బండారి మల్లేష్,విడిదివేని రవితేజ,ప్రభుదేవా,మార్క ఆకాష్,రాజేందర్,గోనె మహేష్,ఊరకొండ శ్రీకాంత్, బట్టు శ్రీశైలం,చిగురు రవి,తోట మల్లేష్,సిరంగి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటు వినియోగించుకోవాలి

### సామాజిక కార్యకర్త పీక కిరణ్



**మహముత్తారం ఫిబ్రవరి25 నవభూమి:** ఈనెల 27న జరగబోయే కరీంనగర్, అదిలాబాద్,నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కలిగిన పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సామాజిక కార్యకర్త పీక కిరణ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు అనేది వజ్రాయుధం లాంటిదని దానిని మనము తప్పకుండా వినియోగించు కోవాలని అంతేకాకుండా పట్టభద్రుల సమస్యలపై శాసనమండలిలో గళం వినిపించే వ్యక్తికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని పీక కిరణ్ పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు.

# ఫర్టిలైజర్ షాపులను ఎంఆర్ఓ ఆకస్మిక తనిఖీ

### పాలకుర్తి ఎంఆర్ఓ పొట్ట బత్తుల శ్రీనివాస్

**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 25** జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రంలో ఫర్టిలైట్ షాపులను ఎంఆర్ఓ పొట్టబత్తుల శ్రీనివాస్ సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ శరత్ చంద్ర, ఆర్ఐ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించండి

### కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య



**కాటారం,ఫిబ్రవరి 25 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లో ఉమ్మడి కరీంనగర్,ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా మంగళవారం రోజున కాంగ్రెస్ పార్టీ నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో ఈ ప్రాంతంలో కళాశాలలు, పాఠశాలలు ఏర్పడ్డాయని,భవిష్యత్తులో పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగ అప్ గ్రేడ్ అవుతుందని,కళాశాలకు సంబందించిన ఏమైనా సమస్యలు ఉంటే మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం ఆయ్యేలాగా కృషి చేస్తాం అని అన్నారు.అలాగే ఎమ్మెల్సీ ఎన్నికలలో వూట్కూరి నరేందర్ రెడ్డి కీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సిబ్బందిని,బోధ నేతర సిబ్బందిని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆత్మకూరి కుమార్ యాదవ్,బీరెల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఉపాధ్యాయులకు ఓటు హక్కు వినియోగానికి వెసులుబాటు - కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ టౌన్ ఫిబ్రవరి 25, నవభూమి:**ఫిబ్రవరి 27న జరిగే వరంగల్ - నల్గొండ - ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయులకు ప్రత్యేక సాధారణ సెలవు వర్తిస్తుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నమోదిత ఓటర్లుగా ఉన్నవారు తమ ఓటు వినియోగించుకునేందుకు ఈ ప్రత్యేక సెలవు వర్తిస్తుందని తెలిపారు.అన్ని ప్రైవేట్ మేనేజ్మెంట్, అథారిటీలలో పని చేస్తూ ఓటు హక్కు ఉన్న ఉపాధ్యాయులు సైతం వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు యాజమాన్యాలు అనుమతి, వెసులుబాట్లు ఇవ్వాలని కోరారు. ప్రైవేటు ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు షిఫ్టుల సర్దుబాటు, డ్యూటీ గంటల తగ్గింపు, ఆలస్యంగా హాజరుకావడానికి అనుమతి వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఓటు హక్కు కల్గిన ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులందరూ తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

# మహా అన్నదానం నిర్వహించే స్థలాన్ని పరిశీలించిన ఝాన్సిరెడ్డి

### పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీరాజేందర్ రెడ్డి

**పాలకుర్తి-నవభూమి:** జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రంలో మహాశివ రాత్రి పురస్కరించుకుని మహా అన్నదానం నిర్వహించబోయే స్థలాన్ని మంగళవారం పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఝాన్సిరెడ్డి మాట్లాడుతూ.. మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించడం ఎంతో సంతృప్తి కలిగిస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మోలుగురి యాకయ్య, మహ్మద్ మదార్,పోగు శ్రీనివాస్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# పాలకుర్తి శివరాత్రి మహొత్సవ ఉత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

### అఖిల భారత హిందూ భక్త జన పరిరక్షణ మండలి అధ్యక్షులు దుంపల సంపత్



**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 25** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో జరుగు, శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి శివరాత్రి మహొత్సవ ఉత్సవాలు ప్రారంభం అయిన సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోనే రెండవ శివ,శైవ క్షేత్రంగా భక్తుల కొంగు బంగారమై విరాజీళుతు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్,కర్ణాటక రాష్ట్రాల నుంచి సుమారు లక్ష భక్తులు జాతరకు వస్తారని,భక్తులకు మెరుగైన వసతుల గురించి మంగళవారం ఆలయ ఈఓ మోహన్ బాబు ని మర్యాద పూర్వకంగా అఖిల భారత హిందూ భక్త జన పరిరక్షణ మండలి అధ్యక్షులు దుంపల సంపత్ కలిశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఎక్కువ సంఖ్యలో వచ్చే భక్తులకు, త్రాగునీరు, సలువ పందిళ్ళు, స్నానలు చేసే చోట్ల మహిళా భక్తులకు వసతులు, కేశకాండన, మరుగుదొడ్ల సౌకర్యల గురించి అడిగి తెలుసుకోవడం జరిగిందని అన్నారు.ఎవరైనా భక్తులకు ఇబ్బందులు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్లు అందుబాటులో ఉండేలా చూడాలని,భక్తులకు అధిక ధరలకు విక్రయించే వ్యాపారులపై దృష్టి సారించాలని,అఖిల భారత హిందూ భక్త పరిరక్షణ మండలి తరుపున ఆలయ ఈఓను కోరారు.

# మహా అన్నదానం నిర్వహించే స్థలాన్ని పరిశీలించిన ఝాన్సిరెడ్డి

### పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీరాజేందర్ రెడ్డి



**పాలకుర్తి** ల్లాలోని పాలకుర్తి మండల కేంద్రంలో మహాశివరాత్రి పురస్కరించుకుని మహా అన్నదానం నిర్వహించబోయే స్థలాన్ని మంగళవారం పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీరాజేందర్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఝాన్సిరెడ్డి మాట్లాడుతూ.. మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించడం ఎంతో సంతృప్తి కలిగిస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మోలుగురి యాకయ్య, మహ్మద్ మదార్,పోగు శ్రీనివాస్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# తీరు మారకపోతే చర్యలు తప్పవు : కలెక్టర్ సత్య శారద

**గీసుగొండ నవభూమి** గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ జాన్ పాక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోతో పాటు అప్పర్ ప్రైమరీ పాఠశాలను కలెక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు.

మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్నభోజనం లేకపోవడంపై ప్రధానోపాధ్యాయురాలిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన భోజనం అందించాలన్నారు.వంట తయారు చేసే సమయంలో పాత్రల శుభ్రం చేసుకోవాలని వాటిపై మూతలు పెట్టుకోవాలన్నారు. తమ ఇష్టానుసారంగా మధ్యాహ్న భోజనం తయారు చేస్తే విద్యార్థులకు ఏదైనా సమస్య వస్తే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.